నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


బుధవారం । 3 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 8

## సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సిపి




2 లో

# జోష్ ఏది



## పల్లెలో కనరాని ఎన్నికల సందడి

పెద్దగా అసక్తి చూపని ఎమ్మెల్యేలు, కేడర్ ఓటరును చేరేదెలా

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల కు షెడ్యూల్ విడుదలైన ఎన్నికల జోష్ కనబడడం లేదు. ముఖ్యంగా పల్లెలో ఎన్నికల సందడి ప్రారంభం కాలేదు. ఏ ఒక్క గ్రామంలో నూ ఎన్నికల వాతావరణం కనిపించడం లేదు. తాము ముందుకు వెళ్లితే ఆర్థిక భారం తమ పైన పడుతుందని భావించిన ఎమ్మెల్యేలు, కేడర్ లు పెద్దగా అసక్తి చూపడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇన్ని రోజులు అభ్యర్థుల పేర్లు ప్రకటించడంలో కాలయాపన జరిగింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ లో బీఆర్ఎస్ నుండి వచ్చి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య కు ఎంపి టికెట్ ఇవ్వడం, బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య ను కేసీఆర్ ప్రకటించారు. అయితే కడియం కావ్య కాంగ్రెస్‌లో చేరడం తో ఆయా పార్టీ కేడర్ లో స్తబ్ధత నెలకొంది. బీఆర్ఎస్ నుండి పోటికి సిద్ధమైన ఆరూరి రమేష్ బిజేపి లోకి చేరడం బిజేపి అభ్యర్థిగా బరిలో నిలుచున్నారు. దీంతో వారు ఆయా పార్టీ మిగతా 2లో..

## కేసీఆర్ ఈ దుస్థితికి రావడానికి పల్లా లాంటి వాళ్లే కారణం

పల్లా చేసిన ఆరోపణలు ఆధారాలతో బయట పెట్టాలి

బీఆర్ఎస్ వారి అందరి చరిత్రలు

తెలుసు నేను బయట పెడితే తిరుగలేరు

డబ్బులు తెచ్చుకున్నానని ప్రచారం చేస్తున్నారు

నిరూపిస్తే రాజకీయల నుండి తప్పుకుంటా

మంద కృష్ణ తప్పుడు నిర్ణయాల వల్ల

ఎంఆర్పిఎస్ పది ముక్కలు అయింది

మనమరాలు వయస్సులో ఉన్న అమ్మాయి చేతిలో

ఓడిపోవడం సిగ్గు అనిపిస్త లేదా

మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



2లో..

## ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా

8 లో




సూర్య
విలేకరులు కావలెను

వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలో న్యూస్ కంట్రి బ్యూటర్లుగా పని చేయుటకు అసక్తి కల వారిని ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.

అనుభవం ఉన్న వారికే ప్రాధాన్యత

విద్యార్థత ఇంటర్

వరంగల్ జిల్లా పరిధిలో....

✦ వరంగల్ కలెక్టరేట్ ✦ కార్పొరేషన్ ✦ ఎనుమాముల మార్కెట్, ✦ న్యూ శాయంపేట ✦ ములుగురోడ్ చౌరస్తా ✦ గీసుకొండ ✦ సంగెం ✦ నర్సంపేట రూరల్ ✦ వరంగల్ టౌన్ ✦ ఖిలా వరంగల్ ✦ వర్ధన్నపేట రూరల్ ✦ దుగ్గొండి ✦ కాశిబుగ్గ ✦ కరీమాబాద్ ✦ పోచమ్మమైదాన్

హనుమకొండ జిల్లా పరిధిలో...

✦ కాజీపేట ✦ మడికొండ ✦ హసన్‌పర్తి ✦ నడికూడ ✦ కె.యు. ✦ భీమారం ✦ నయీంనగర్ ✦ బాలసముద్రం ✦ సుబేదారి,

ఉమ్మడి జిల్లాలో అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెం

9885221755

# జోష్ ఏది

మొదటి పేజీ తరువాయి..

ముఖ్య నేతలను కలువడం, మంతనాలు చేయడంతోనే సరి పోతుంది. అయితే పార్టీ ఏదైనా అభ్యర్థి ఎవరైనా ఇప్పటి వారి ప్రచారాలు కార్యక ర్తలను దాటి ఓటర్ల దగ్గర కు వెళ్లలేదు. దీంతో పల్లెల్లో లోక్ సభ ఎన్నికల ప్రచారం ప్రారంభం కాలేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల జోష్ లేక పోవడంతో లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేఅభ్యర్థులకు వింత అనుభవం ఎదుర్కోనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ఉన్న జోష్ లోక్ సభ ఎన్నికల్లో కనబడడం లేదనే వ్యాఖ్యలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ప్రధాన పార్టీలకు క్షేత్ర స్థాయిలో కేడర్ ఉన్నప్పటికి వారు ముందుకు వెళ్లడం లేదు. దీంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణమే కనపించడం లేదు. అయితే ఎమ్మెల్యే లతో పోలిస్తే ఎంపి అభ్యర్థుల పరిధి ఎక్కవగా ఉండటంతో గ్రౌండ్ లెవల్లో ఓటర్ల ను చేరుకోవడం కోసం కష్టాలు పడే అవకాశాలు నెలకొని ఉన్నాయి.

**జోష్ ఏది....** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎంతో కసితో పని చేసిన ప్రధాన పార్టీల కేడర్ లోక్ సభ ఎన్నికలు వచ్చే సరికి ఢీలా పడి పోయింది.అభ్యర్థులు సమావేశాలు నిర్వహించినప్పు డే హడా వుడి చేస్తున్న కార్యకర్తలు, స్థానిక నేతలు మిగితా సమయంలో మిన్న కుండిపోతున్నారు. కనీసం ఓటరును కలిసే ప్రయత్నం కూడా చేయడం లేదనే వ్యాఖ్యలువ్యక్తం అవుతున్నాయి. ఇప్పటి వరకు ఏ ఒక్క గ్రామంలో కూడా పార్టీ కేడర్, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతి నిధులు ప్రచారానికి ఉపక్రమించలేదంటే ప్రచార విషయంలో ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ననే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.దీంతో స్థానిక కేడర్ నిర్లప్తత ఆందోళనకు గురి చేస్తోందని ముఖ్య నేతలు పేర్కొంటు న్నారు. దీంతో మన అభ్యర్థులను ఓటర్ చెంతకు ఎలా చేర్చు దాం అని సతమతమవుతున్నారు. మీటింగ్‌లు, కార్యకర్తల సమావేశాలు చేసినా పార్టీ అభ్యర్థులను ఓటరు దగ్గర కు తీసుకెళ్లే ప్రక్రియ పై వారు దృష్టి పెడుతున్నారు. మొత్తానికి అసెంబ్లీ ఎన్నికలు , లోక్ సభ ఎన్నికలు ఒకే సారి జరగకపోవడం పెద్ద సమస్య నే తెచ్చి పెట్టాయని నేతలు పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో ఎలాగైనా కేడర్‌లో జోష్ నింప డం తో పాటు ప్రచారాన్ని క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాలని ఓటర్ల ను కలిసితమ అభ్యర్థితో ప్రచారం చేయించాలని పార్టీ నేతలు భావిస్తున్నారు.

## మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

### సీఎ రేవంత్ రెడ్డి, మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మలను దహనం చేసిన ఎంఆర్పిఎస్, ఎంఎస్పి



పరకాల, ఏప్రిల్ 02, సూర్య న్యూస్: మాదిగలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని పేర్కొంటు మంగళవారం పరకాల పట్టణంలో ఎంఎస్పి పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ మంద రాజు మాదిగ, ఎంఆ ర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే అందులో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించక పోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మాలల పార్టీగా మారింద న్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా మాలల చేతుల్లో బంది అయ్యాడన్నారు.కార్యక్రమంలో చాతాళ్ల రమేష్, జిల్లెల మురళి మాదిగ, ఇనుముల పూర్ణయ్య మాదిగ, గజ్జి మధు, గోవిందు రవికు మార్, పరికి విజయ, రఘు , ప్రదీప్ , వినయ్ , నాగరాజు , జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ఈ దుస్థితికి రావడానికి

# పల్లా లాంటి వాళ్లే కారణం

హనుకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్: కేసీఆర్ ఈ దుస్థితికి రావడానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్లే కారణమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని విడినందుకు బాధగా ఉందని చెప్పారు. నాకు అవకాశం కల్పించిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనేక మంది పార్టీలు మారారు, కానీ నా విషయంలో విపరీత దొరనితో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. నిన్నటి వరకు వారితోనే ఉన్న నేను వారి లాగా దిగజారి మాట్లాడను అని అ న్నారు. పల్లా చేసిన ఆరోపణలు ఆధారాలతో బయట పెట్టాలన్నారు. లేకపోతే జనగామ చౌరస్తాలో బట్టలు ఊడదీసి నిలపెడుతా మని చెప్పారు. పార్టీ నుండి డబ్బులు తెచ్చుకున్న అని ప్రచారం చేస్తున్నా రని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుం టా నన్నారు. మీ అందరి చరిత్రలు తెలుసు నేను బయట పెడితే తిరగలేరు కానీ నేను బయట పెట్టను అని చెప్పారు. మీలాగా అక్రమంగా సంపాదించిన ఆస్తులను చూపెడితే ప్రభుత్వానికి రాసి ఇస్తా అని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో వందల కోట్లతో అభివృద్ధి చేసిన నా మనుమరాలువయ స్సు ఉన్న అమ్మాయి చేతిలో ఓడిపోయావు సిగ్గు అనిపిస్తలేదా అని దయాకర్ రావు ప్రశ్నించారు. మంద కృష్ణ మాదిగ వ్యక్తి గత విమర్శలు చేస్తున్నారని ప్రతి సందర్భంలో దండోరా ఉద్యమంలో నేను ఉన్నా అని అన్నారు. నేను లేకుండా దండోరా ఉద్యమం లేదు మంద కృష్ణ లేరు అన్నారు. మంద కృష్ణ తప్పుడు నిర్ణయాల వల్ల ఎంఆర్పిఎస్ పది ముక్కలు అయిందని చెప్పారు. దండోరా ముసుగు తీసి బిజేపికి ఓటు అడగాలన్నారు. 2014 లో నేను ఎంపిగా పోటీ చేస్తే వర్థన్న పేట నుండి నాకు లక్ష 30 వేల ఓట్లు వస్తే నాయకుడికి 18వేల ఓట్లు వచ్చాయన్నారు. మాదిగ ఉప కులాలకు సపోర్ట్ చేస్తా అన్నావు మాది



కూడా ఉప కులమే కదా అని పేర్కొన్నారు. గత పెద్దేళ్లుగా బిజేపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని చెప్పారు. దేశంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని చెప్పారు. ప్రజా స్వామ్య బద్దంగా ఏర్పడిన ప్రభుత్వాలను సిబిఐ, ఈడి కేసులను ఉపయోగించి కూలదొస్తుందని చెప్పారు. అనంతరం కడియం కావ్య మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ చేరామని , కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపి అభ్యర్థి గా ప్రకటించినందుకు కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , దీపాదాస్, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు నిండు మనసుతో ఆశీర్వాదించాలని కోరారు.

# సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సిపి

హనుమకొండ సూర్య ప్రతినిధి ఏప్రిల్ 2 ,మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ప్రారంభించారు. రోజు రోజుకి పెరిగి పోతున్న సైబర్ నేరాలను నియంత్రించేందుకుగాను రాష్ట్ర పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధ్వర్యంలో రాష్ట్రంలో నూతనంగా ఆరు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే వరంగల్ పోలీస్ కమిషనరేట్లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ కైమ్ పోలీస్ స్టేషన్ను ఏర్పాటు చేశారు. నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై ముందుగా సైబర్ పోలీస్ క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలో పండ్ల మొక్కను నాటారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కల్సి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించి సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన తప్పనిసరిగా ఉండాలని , సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని, అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకొవడం, అలాగే మీ సెల్ఫోన్లకు వచ్చే లింక్లను క్లిక్ చేయడం లాంటివి చేయవద్దని తెలిపారు. ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరానికి సంబంధించి సైబర్ నేరగాళ్ళ చేతిలో ఏవరు



మోసపోయిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్లోను ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ బాధితులు సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని. నూతనం ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ నందు ఒక ఏసిపితో పాటు ఒక ఇన్స్పెక్టర్, ఇద్దరు ఎస్.ఐలు, హెడ్ కానిస్టేబు ళ్ళు, ఎనిమిది మంది 8 మంది కానిస్టేబుళ్లు సైబర్ నియంత్రణతో పాటు,దర్యాప్తు విధులు నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సెల్ఫోన్తో పాటు సిమ్ కార్డులను అందజేసారు.



కార్యక్రమములో డిసిపిలు రవీందర్, అబ్దుల్బారీ, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అంకిత్, శుభంనాగ్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్కుమార్, సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ఏసిపి విజయ్కుమార్, ఇన్స్పెక్టర్ రవికుమార్తో పాటు ఇతర విభాగాలకు చెందిన ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో ములుగు చిన్నారుల ప్రతిభ

### తెలంగాణ యాదాద్రి తిరుమల దేవస్థానంలో ముగ్గురు చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

### ఆకట్టుకున్న నృత్యం, హావ భావాలు

### ముగ్గురు చిన్నారులపై అభినందనల వెల్లువ

### నాట్య రవళి అవార్డులను సొంతం చేసుకున్న చిన్నారులు



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 2 (మేజర్ న్యూస్) : కూచిపూడి నృత్యంలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ తమ హావ భావాలతో ముగ్గురు చిన్నారులు నృత్యం చూస్తున్న వారిని మంత్రముగ్ధులను చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ప్రతిష్టాపన జరిగిన యాదాద్రి జిల్లా భువనగిరి మానేపల్లి హిల్స్ లోని స్వర్ణగిరి (యాదాద్రి తిరుమల దేవస్థానం) వెంకటేశ్వర స్వామి ఆలయంలో మార్చి 31న జరిగిన నృత్య పుష్పాంజలి కార్యక్రమంలో ములుగుకు చెందిన ముగ్గురు చిన్నారుల నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు శ్రీ నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నృత్య పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించగా హన్మకొండ నుంచి 20మంది చిన్నారులు, ములుగుకు చెందిన ముగ్గురు చిన్నారులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలో రామయణ శబ్దంలోని రామాయణ ఘట్టం నృత్యంను గండ్రకోట సుమన శ్రీ, గిన్నిస్ బుక్ వరల్ రికార్డు లోని నృత్యంను గండ్రకోట శ్రీజ, గోపాలకృష్ణుడి స్వాగత నృత్యంను గండ్రకోట అక్షయలు విడివిడిగా ప్రదర్శించారు. వారికి ఆర్గనైజర్ నాగేంద్ర యాదవ్, హన్మకొండ హంపి కళా నాట్య నిలయం వ్యవస్థాపకులు పెండ్యాల జయశ్రీ చేతుల మీదుగా నాట్య రవళి అవార్డులు, ప్రశంసా పత్రాలను అందించారు. చిన్నారుల కూచిపూడి నృత్యం భక్తులను ఆకట్టుకుంది. గత ఆరు సంవత్సరాలుగా ఈ చిన్నారులు కూచిపూడి నృత్య విద్యను అభ్యసిస్తూ డిప్లమా కోర్సు అభ్యసిస్తున్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శన పై కళాభిమనులు, స్థానికులు అభినందనలు తెలిపారు.





## కర్రీవానిగుప్పలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

### వెంకటాపురం ఎస్ఐ అశోక్






వెంకటాపురం, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్: సూర్య ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రీ వాని గుప్పలో వెంకటాపురం ఎస్సైఆశోక్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ అపరిచితు ల సమాచారం అందించాలని సూచించారు. యువత కోడి పందేలు, పేకాటతో పాటు గంజాయి, గుండుంబా వంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. బాల్య వివాహలు, చిన్న వయస్సులో ప్రేమ పేరుతో భవిష్య తన్ను పాడు చేసుకోకుండా ఉండాలన్నారు. గంజాయి, గుడుంబా, బెల్లం వంటి వాటిని సరఫరా చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని అడవి జంతువులకు ఉచ్చులో కరెంటు పెట్టి ప్రమాదాలకు కారణం కావద్దనిసైబర్ నేరస్థుల వల లో ఇరుక్కు పోకుండా ఆన్లైన్ మోసాల గురించి వివరించి చెప్పడం జరిగింది గ్రామస్థుల అందరికి కూడా ప్రభుత్వ నిషేధిత విప్లవ సంఘాలకు, పార్టీ లకు సహకరించ వద్దని, ఎస్సై హెచ్చరించారు.

## బిజెపి పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి: ఎంపి అభ్యర్థి సీతారాం నాయక్

ఏటూరునాగారం ఏప్రిల్ 2మేజర్ న్యూస్ సూర్య : మోదీ నాయకత్వంలో అభివృద్ధి కొనసాగాలంటే బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మహబూబాబాద్ బిజెపి పార్లమెంటు అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ అన్నారు.మంగళవారం ములుగు జిల్లా ఏటురునాగరం, కన్నాయిగూడెం మండలాల బిజెపి ముఖ్య నాయకులతో ఏటూరు నాగారం పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూగులోత్ లక్ష్మణ్ నాయక్, ములుగు జిల్లా అధ్యక్షులు బలరాం, మండల అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్, జాడి రామరాజు, గండపల్లి సత్యం,వావిలాల జనార్ధన్, వి నుకొల్లు చక్రవర్తి, కందడి ఎలంధర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## అధికార ప్రతినిదిగా ఎన్నికైన మాజీ ఎంపీపీ కి శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు



ఖానాపూర్ మర్చి 02, సూర్య న్యూస్ : నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన అశోక్ నగర్ గ్రామ ముద్దుబిడ్డ, శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అత్యంత సన్నిహితుడు, నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అశోక్ నగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కూసమునేందర్ యూత్ సభ్యులు యాట రవికుమార్, సింగరబోయిన మురళి, దొడ్డ కిరణ్, వజ్జ శ్రావణ్, చెర్ప శ్రీకాంత్, దుంపోజు హరీష్, దుర్గం సతీష్ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో అశోక్ నగర్ గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు.

# కరువు నెలగొన్న పొలాలకు పంటనష్టం ఇవ్వండి

## రైతులకు అండగా మేముంటాం

## మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి

ఖానాపూర్ మర్చి 02, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో సంక్షోభం వైపు నడుస్తున్న క్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కలిసి తరపున వినతిపత్రం ఇవ్వడం జరుగును, రైతులు రెండు పద్దతుల్లో పంట నష్టపోవడం మనం చూస్తున్నాము. సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకువచ్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వాన్ని బధనామం చేసేటువంటి దుష్ప్రచారానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సెల్ఫ్ గోల్ అయ్యింది.ప్రాజెక్టులు అందుబాటులో ఉన్న నీళ్లు సరిపడా ఉన్న నీళ్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసింది.చెరువుల్లో, కాలువల్లో సరిపడా సాగు నీళ్లు లేవు. వోల్టేజ్ సమస్య వల్ల మళ్లీ మోటార్లు కాలిపోవడం ప్రారంభమైంది.నర్సంపేట నియోజకవర్గంలోని పాకాలకు100 శాతం నీళ్లిస్తా అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కానీ ఇప్పుడు తప్పించుకొని తిరుగుతున్నారు.నియోజక్షవర్గంలో 70 శాతం పంట మాత్రమే మనకు కనిపిస్తుంది, 30 శాతం పంట కనుమరుగైపోయింది.కాంగ్రెస్ నాయకుల ఆలోచన లేని మాటల వల్ల, పాకాల ఆయకట్టు రైతులు ఆందోళనపడి, అనుమానపడి ఉన్న నార్లను కూడా ఎండబెట్టుకునే పరిస్థితి ఏర్పడింది.ఒక్కసారి కూడా ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరుపలేని, పరిణితి లేని కాంగ్రెస్ నాయకులు, సీఎంరేవంత్ రెడ్డి దీనికి పూర్తి బాధ్యత వహించాలి.మన నర్సంపేటకు సాగునీరు సమృద్ధిగా రావడం కోసం గతంలోనే డిఎంబి 38, 40, 48 కాలువల దగ్గర క్రాస్ రెగ్యులేటర్లను నిర్మించడం కోసం కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగింది.తద్వారా ఎప్పటికి చెరువుల్లో, కాలువల్లో నిండుగా నీరు ఉండేది.నీళ్ల ఇచ్చినట్టే ఇచ్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలి.గతంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున రెండు దఫాల కింద రూ.50 కోట్ల రూపాయల విలువైన చెక్కులను అందచేసింది బీఆర్ఎస్ పార్టీ.అంతేకాని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కానీ, కరెంట్ లేక, సాగునీరు లేక రైతులు ఏనాడు నష్టపోలేదు.గత సంవత్సరం నర్సంపేటలో రెండో పంట విస్తీర్ణం ఎంతో? దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు రేపు ఉదయం ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలి.ఈ సంవత్సరం ఎండకాలం యాసంగి పంటకు సంబంధించి సాగు విస్తీర్ణం, ఏ పంట, ఎన్ని ఎకరాలలో ఉందో దమ్ముంటే చెప్పాలి.బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుని నాలుగు నెలల్లోనే ప్రజలు తేడాను గ్రహించారు. కాంగ్రెస్ పార్టీ మాట నమ్మి నాట్లు వేసి నీరందక ఎండిపోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని వ్యవసాయ శాఖ సర్వే చేయించి యుద్ధ ప్రాతిపదికన రైతులకు అందించాలి.ఏప్రిల్ 6 లోపు సర్వే చేయించి నష్టపరిహారాన్ని అందించనిచో తదుపరి బిఆర్ఎస్ పార్టీ రైతు పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తుంది.ఎన్నికల మైనిఫెస్టోలో చెప్పిన ప్రకారం వరి ధాన్యం క్వింటాల్ కు ప్రభుత్వ మద్దతు ధర 2183 కు అదనంగా 500 రూపాయల బోనస్ కలుపుకొని 2683 ధరతో ప్రభుత్వం ఇవ్వాలని, అదేవిధంగా మొక్కజొన్న క్వింటాల్ కి ప్రభుత్వ మద్దతు ధర 1870 కి ఆదనంగా 330 రూపాయల బోనస్ తో కలుపుకొని 2200 రైతులకు చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో పేర్కొంది.తెలంగాణ రైతులను అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం బోర్లా కొట్టించింది.ఇప్పటివరకు రైతుబంధు, 2 లక్షల రుణమాఫీ కూడా ఇవ్వలేని పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.ఈనెల 6వ తారీకు నిర్వహించే రైతు దీక్ష ని అన్ని మండలాల రైతులతో సమన్వయం చేసి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.ఈ సమావేశంలో ఎంపిపి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు వెంకటనర్సయ్య ఎంపిటిసి నర్సంపేట వ్యవసయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్, మాజీ సర్పంచ్ లు, గ్రామ పార్టీ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# వినోదం కారాదు 'విషాదం'

**మీ పిల్లల కదలికలు గమనించండి: డోర్నకల్ సిఐ ఉపేందర్ రావు**



డోర్నకల్ ఏప్రిల్ 2: మేజర్ న్యూస్ (సూర్య): గత పది రోజులుగా ఎండల తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఒంటిపూట బడులు నిర్వహిస్తుంది.తాజగా ఇంటర్ విద్యార్థులకు, పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు పూర్తికావడంతో వేసవి తాపం నుంచి సేద తీరేందుకు బావులు,చెరువులు వైపు ఈత కు వెళ్ళె అవకాశం ఉంది.సరదా కోసం వెళ్ళి వారి కుటుంబాలకు విషాదం నింపే సందర్భాలు ప్రతి సంవత్సరం చూస్తునే ఉన్నామని బావులు, చెరువులు, నీటి గుంటలు వారి పాలిట శాపంగా నిలుస్తున్నాయని దయచేసి తల్లిదండ్రులు పిల్లల కదలికలు గమనించాలని ప్రతి ఏటా ప్రమాద ఘటనలు చిన్నారుల తల్లులకు కడుపుకోత మిగిలిస్తున్నాని ప్రతి ఒక్కరు మీమీ పిల్లలను స్కూల్లో పూర్తవగానే ఇంటి వద్దే ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డోర్నకల్ సిఐ ఉపేందర్ రావు తెలిపారు. పోలిస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో దండోరా వేయించి ఇటువంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు

# మాజీ సర్పంచ్ రావుల మమత జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

తొర్రూర్ ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ ( సూర్య): తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామ మాజీ సర్పంచ్ రావుల మమత జగదీష్ రెడ్డి మంగళవారం ఉదయం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, తో కలిసి వెళ్లి హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ హాల్లో పీసీసీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్ పిసిసి నాయకులతో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మమతా జగదీశ్వర్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రాజేంద్రుడు తో పాటు పాలకుర్తి





నియోజకవర్గం తొర్రూర్ మండల నాయకులు టిపిసిసి మాజీ కార్యదర్శి నిరంజన్ రెడ్డి డిసిసిబి చైర్మన్ కాకినాడ హరిప్రసాద్ తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ పాల్గొన్నారు. హరిపురాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మమతా జగదీశ్ రెడ్డి వెంట ఆమె అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీని బలపరిచి పార్లమెంట్ అభ్యర్థిని (వరంగల్) భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యమని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడతామని నాయకులకు హామీ ఇచ్చినారు.

# బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**-ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం**

మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2,మేజర్ న్యూస్(సూర్య): బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఓ,ఏపిఓ, ఓపిఓలు ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన 2 వ రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ౡ పాల్గొని వారికి పి.పి.టి. ద్వారా శిక్షణా తరగతుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఓటింగ్ ప్రారంభం లో తీసుకోవలసిన జాగ్రత్తలు మాక్ పోలింగ్ నిర్వహించే విధానం లో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంభందిత పోలింగ్ అధికారులు ఫామ్ 22 ను క్లుప్తంగా ఒకటికి 10 సార్లు చదివి తప్పులు లేకుండా సరిచూసుకోవాలని అన్నారు ట్రైనింగ్ పొందే అధికారులు సందేహం ఉన్నట్లయితే వారికి మరొకసారి అవగాహన కల్పిస్తామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)




డేవిడ్,మాస్టర్ ట్రైనర్లు రాము, మరియు ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

**ఎంపీడీవో బాలరాజు**

**ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలి**

**ఎస్ఐ క్రాంతి కిరణ్**

**ప్రథమ చికిత్స పైఅవగాహన**

నెల్లికుదురు ఏప్రిల్ 2 మేజర్ న్యూస్(సూర్య): ఎండ తీవ్రతనుండి సురక్షితంగా ఉంటూ,వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో బాలరాజు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోజిల్లా కలెక్టర్అద్వైత్ కుమార్ సింగ్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకుమండల వైద్యాధికారి ఇరుగురాళ వంశీకృష్ణఅధ్యక్షతన మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాడిప్యూటీ తహసీల్దార్ తరంగిణి, నెల్లికుదురు ఎస్సైకనుకుల క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో బాలరాజు మాట్లాడుతూప్రస్తుత వేసవి కాలంలో రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతనుఆనుసరిస్తూ ఎండలు వడగాలుల నుండిసురక్షితంగా ఉండాలని అన్నారు. వడదెబ్బ తగిలినవారికిప్రథమ చికిత్సలో భాగంగా చల్లని ప్రదేశాలకు చేర్చాలనిఓ ఆర్ ఎస్ ద్రావణాలను,జింక్ టాబ్లెట్లను మొదటగా వాడేలా చూడాలన్నారు. ఎండ తీవ్రత వల్ల వాంతులు విరోచనాలు నివారించడానికి ఇవిదోహదపడతాయని అన్నారు.ప్రజలందరికీఅవగాహన కల్పించేలా ఆశాలుఅంగన్వాడి టీచర్లు సిస్టర్లు వర్కర్లుఅందరూ ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. డాక్టర్ వంశీకృష్ణమాట్లాడుతూఎండవేడిని తట్టుకోవడానికి అవసరమయ్యే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,డ్రింకు టాబ్లెట్లు ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూఆశల వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ ఉచితంగా అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు ,సూపర్వైజర్ గోపు రవి,షాహిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాగల్ల మోసాల బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్త వహించాలి

**సైబర్ నేరాల నియంత్రణ కోసం**

**పోలీస్ స్టేషన్ వారికి ప్రత్యేక ఫోన్ నంబర్లు**

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్2, మేజర్ న్యూస్(సూర్య): సైబర్ నేరాగల్ల మోసాల బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్. మాట్లాడుతూ పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ క్షేత్ర స్థాయిలో పని చేస్తుంది తద్వారా సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ సైబర్ నేర బాదితులకు మెరిగైన సేవలు అందించడానికి సైబర్ వారియర్స్ కి ఒక మొబైల్ ఫోన్ తో పాటు సిమ్ ని మంగళవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఏక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా ఈ విభాగాలు కృషి చేస్తాయని తెలిపారు. సైబర్ కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి నేరస్థులను గుర్తించటం, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ చాలేంజ్ గా తీసుకొవాలన్నారు.పోలీస్ శాఖలో నియమితులై పూర్తి స్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేసినామని తెలిపారు.ఈ సైబర్ వారియర్స్ సైబర్ ఆర్ధిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ చాలెంజెస్, రిస్క్ అండ్ మేనేజ్మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్నెట్ డేటా సెంటర్, నెట్ వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైన్స్, ఐవోటీ, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్స్, మొబైల్ అప్లికేషన్స్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఇన్ ఈ గవర్నెన్స్, ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితరాలపై శిక్షణ ఇచ్చినామని అన్నారు. జిల్లా పరిధిలో 18 పోలీస్ స్టేషన్లో 18 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్. గారు తెలిపారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరాగల్ల మోసాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు.ఎస్పీ జోగుల చెన్నయ్య గారు,సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ సీఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ కరుణాకర్,సైబర్ వారియర్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



**పోలీస్ స్టేషన్‌ల వారీగా**

**సైబర్ వారియర్స్ ఫోన్ నంబర్స్**

కొత్తగూడ - 8712658034
కేసముద్రం - 8712658035
కురవి - 8712658036
మరిపెడ - 8712658037
గార్ల - 8712658038
దంతాలపల్లి - 8712658039
పెద్ద వంగర - 8712658040
డోర్నకల్ - 8712658041
సీరోల్ - 8712658042
గూడూరు - 8712658043
నర్సింహులపేట - 8712658044
మహబూబాబాద్ రూరల్ - 8712658045
నెల్లికుదురు - 8712658046
చిన్న గూడూరు - 8712658047
తొర్రుర్ - 8712658048
బయ్యారం - 8712658049
గంగారాం - 8712658050
మహబూబాబాద్ టౌన్ - 8712658051



### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పోరాటవీరుడు

## సర్దార్ సర్వాయి పాపన్న

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుని పిలుపుమేరకు ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫైండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పోరాటవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గారి వర్ధంతి ఘనంగా నిర్వహించారు పాపన్న గారి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫైండ్ల శ్రీనివాస్ తో పాటు అసెంబ్లీ కన్వీనర్ వేముల కొమ్మారెడ్డి మరియు బి రాజారాం, భార్గవ చారి, వల్లాల ఉప్పలయ్య గౌడ్, యాదమ్మ పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి



నెల్లికుదురుఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య): మంచినీటి సమస్యను పరిష్కరించిప్రజలకు నీళ్లు అందించి ఆదుకోవాలనిసిపిఎం మండల నాయకులు ఇసంపల్లి సైదులు అన్నారు.మంగళవారంమండలంలోని మునిగల వీడుగ్రామంలోమంచినీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ మంగనకి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.అనంతరంసైదులు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి కోసం ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఎండాకాలం పూర్తిగా సమీపించక ముందే మంచినీటికీప్రజలు ఇబ్బందులు పడుతున్నరని అన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి పర్యవేక్షణ కరువైందని గ్రామ సమస్యలను పట్టించుకోవడంలేదని,ఇప్పటికైనా ప్రభుత్వ పరంగాప్రవేటు బావులను బోర్లను అద్దెకు తీసుకొని గ్రామప్రజలకునీళ్లు అందించడం కోసం తగినచర్యలు చెపట్టాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకోబు, కమలమ్మ, నీలమ్మ, రాములమ్మ, తుప్పతురు వెంకన్నత దితరులుపాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



చిట్యాల, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్: సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను మంగళ వారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర శ్రీధర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన సర్వాయి పాపన్న కుల మతాలకు అతీతంగా సుపరి పరిపాలన అందించాడన్నారు. గీత కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అణగారిన వర్గాల కోసం కులాలకు మతాలకు అతీతంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రపు తిరుపతి ఏరుకొండ గణపతి, గోపగాని కొమురయ్య, బుర్ర రవీందర్, బుర్ర రఘు, శ్రీనివాస్, మల్లయ్య, గాజర్ల సమ్మయ్య, కట్టగాని రామచంద్రు ఉయ్యాల రమేష్, బుర్ర మురళి, గుర్రపు రాయకొమురు తదితరులు పాల్గొన్నారు.

## నిలువ నీడలేని పిల్లలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

### టార్పాలిన్లు,దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత



కేసముద్రం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం గ్రామ శివారు చైతన్య నగర్ కాలనీకి చెందిన పిల్లలు దేవేందర్, అమర్, అఖిల ఈ మధ్యనే తమ తల్లిదండ్రులను కోల్పోయి నిలువ నీడ లేక టెంటు కిందనే నివసిస్తున్నారనే విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా శాఖ స్పందించింది. ఈ మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా శాఖ మంగళవారం పిల్లలను సందర్శించి, తాత్కాలిక వసతి కొరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు టార్పాలిన్, మూడు దోమతెరలు, పది రోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు, ఇతర వస్తువులు అందజేశారు. అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల రవిచందర్ రెడ్డి పిల్లలను చూసి చలించి వారికి రూ.1000 ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పి.వరప్రసాద్, కోశాధికారి మాధవ పెద్ది వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రవి చందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గొర్రె వెంకన్న, సభ్యుడు తౌనుపు నూరి సాయి కృష్ణ, పెరుమాండ్ల చరణ్ గౌడ్, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బిజెపిలు రైతులకు ఒరగబెట్టింది ఏం లేదు

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్



రఘునాథపల్లి ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే ప్రతిపక్ష బీఆర్ఎస్, బిజెపి నాయకులు రైతులపై ప్రేమ వలకబోసి మొసలి కన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ళ రవి గౌడ్ మండిపడ్డారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిన సంగతి మర్చిపోయారా అని, రైతులకు ఎరువులు అందక గిట్టుబాటు ధర లేక వడ్లు కొనుగోలు చేయలేక ధర్నాలు చేసినప్పుడు ఎక్కడికి పోయారని అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచి రైతులను తొక్కి చంపించిన ఘనత వారిదని గత సంవత్సర కాలంగా రైతులు ఉద్యమిస్తుంటే వారిని పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులకు రుణమాఫీ చేస్తుందని తెలియజేశారు.




## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో బాలరాజు

నెల్లికుదురు ఏప్రిల్ 2 మేజర్ న్యూస్(సూర్య): ఎండ వేడిని తట్టుకోవ డానికి చలివేంద్రాలు సహయ పడతాయని ఎంపీడీవో బాలరాజు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లోని బస్టాండ్ లోగ్రామపంచాయతీ ఆధ్వర్యంలోఎంపీడీవో బాలరాజు చలివేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూపెరిగినఎండలతీవ్రతకు ప్రయాణికులకుఎటువంటి ఇబ్బంది కలగకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఎండనుఎదుర్కోవడంలోనీరుమనకు చాలా అవసరమని ,మంచినీరు అధికంగా తీసుకోవడం వల్లఎండ దెబ్బ తగలదని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామస్పెషల్ ఆఫీసర్ ఎంపీ ఓ పార్థసారథి, పంచాయతీ కార్యదర్శి కొచ్చర్ల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బందిరవీందర్, రమేష్,రాంబాబుతదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ఆలయంలో ప్రత్యేక పూజలు

గణపురం ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ సూర్య: రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ధర్మరావుపేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ, గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం





పలికారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ అమ్మవారి దయ, కరుణ, కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ భావంతో మెలగాలని, ఒకరినొకరు మంచి కోరుకోవాలని అన్నారు. ఈ దేవాలయం అభివృద్ధికి తన నిధులను కేటాయిస్తానని ఎమ్మెల్యే జీఎస్సార్ హామీ ఇచ్చారు. దేవాలయం ప్రశాంత వాతావరణంలో నిర్మించిన గౌడ సంఘం నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఖాజీపూర ఘటనలో ముదిరాజ్‌లదే విజయం

### హై కోర్ట్‌లో వాదనలు వినిపించిన అడ్వకేట్ డిఎల్ పాండు ముదిరాజ్

### మద్దతు తెలిపిన మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల కాలంలో సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం ఖాజిపూర గ్రామానికి చెందిన ముదిరాజ్ లపై సభ్యత్వాల విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిడి వలన ముదిరాజ్ లను గ్రామ బహిష్కరణ( సహాయ నిరాకరణ) చేసిన విషయం విదితమే.ఈ విషయమై మంగళ వారం హై కోర్ట్ లో వాదనలను ముదిరాజ్ ల పక్షాన హై కోర్ట్ అడ్వకేట్ డిఎల్ పాండు ముదిరాజ్ వాదనలు వినిపించారు.ఈ వాదనలో ప్రభుత్వ జిఓ74 ప్రకారం స్కిల్ టెస్ట్ నిర్వహించడం, జిఓ 6 ప్రకారం చెరువు విస్తీర్ణం, జిఓ 4 ప్రకారం ఫిషింగ్ రైట్స్, 268 జిఓ ప్రకారం ఫిషింగ్ రైట్స్ ముదిరాజ్ లకే అని వాదనలు వినిపించి ఖాజి పూర్ గ్రామంలోని ముదిరాజ్ లకు సభ్యత్వాలు ఇచ్చే విధంగా పాండు ప్రభుత్వ న్యాయావాది ముందు వాదనలు వినిపించినారు.ఈ వాదనలకు సంతృప్తి చెందిన జడ్జ్ ముదిరాజ్ లకు అనుకూలంగా తీర్పు వెలువరించడం జరిగిందని మెపా - ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు.ఈ విషయంపై ఖాజిపూర గ్రామ ముదిరాజ్ ల పక్షాన ముదిరాజ్ లకు మద్దతుగా హైకోర్ట్ లో మెపా నాయకులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖాజీపూర గ్రామ ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు పెండెల గణేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పిట్ల భూపతి ముదిరాజ్ లతో పాటు మెపా నాయకులు పెండ్యాల కృష్ణ, న్యాయవాది శివ, ఈర్ల చెరాలు, అన్నెబోయిన రవీందర్, రమేష్ లతో పాటు ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులపై సమీక్ష

### కూలీలకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

ఆత్మకూరు ఏప్రిల్ 02, (సూర్య న్యూస్):జాతీయ ఉపాధి హామీ పథకం పనుల పట్ల మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. పంచాయతీ సెక్రటరీలు ఫీల్ అసిస్టెంట్లు , ఉపాధి హామీ పథకం యొక్క సిబ్బందితో గ్రామ పంచాయతీల వారీగా చేపట్టబడుతున్న ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్షించారు. ఏప్రిల్ మాసం నుండి ప్రభుత్వము రోజువారి కూలీని 272 నుండి 300 కు పెంచినందున ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకమునందు పనిచేసే కూలీల సంఖ్య గణనీయంగా పెరిగిందని కాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పని ప్రదేశమునందు కూలీలకు షేడ్ ఏర్పాటు చేయుట తాగునీటి సౌకర్యము కల్పించుట , మెడికల్ కిట్ ఏర్పాటుచేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని వేసవికాలం దృష్ట్యా గ్రామ పంచాయతీలలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యం లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎండ కాలం వేడి దృష్ట్యా ప్రజలు , ఈజీఎస్ లేబర్ మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఎండలో తిరగకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజేందర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సీఐ క్రాంతి కుమార్, డాక్టర్ స్పందన మెడికల్ ఆఫీసర్ ,ఏపీఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు ,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందుత్వ వాదం బిజెపిని ఓడించాలి

### వరంగల్ ఎంపీ అభ్యర్థి మచ్చ దేవేందర్



చిట్యాల, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్: హిందుత్వ వాదంను ప్రేరేపిస్తున్న బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మచ్చ దేవేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసిన అనంతరం ప్రెస్ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికలలో 400 సీట్లు గెలిస్తే కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని నరేంద్ర మోడీ చెప్తున్నాడని, దేశాన్ని హిందూ దేశంగా మార్చడమే కఠిన నిర్ణయమని, అందుకే బిజెపిని ఓడించాలన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని తీసేసి, మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా తీసుకురావాలని చూస్తున్నారని, దానికే హిందూ రాజ్యమని పేరు పెడుతున్నారని ఆయన అన్నారు. హింసను ప్రేరేపించడం, బలహీన వర్గాల మీద దాడులు చేయడమే మనువాదమని ఆయన అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి, విసికె అభ్యర్థి గెలిపించాలని ఆయన కోరాడు. బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ మొన్నటి దాకా బిఆర్ఎస్ లో వుండి బిజెపిని వ్యతిరేకించాడని, రాజ్యాంగం వుండాలో తీసెయ్యాలో స్పష్టంగా చెప్పి ఓటు అడగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో విముక్త చిరుతల పార్టీ అంబాల అనిల్ కుమార్, లీబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్య లు మారపెల్లి మల్లేష్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సభ్యులు పుల్ల మల్లయ్య, మండల అధ్యక్షులు సరిగోమ్ముల రాజేం దర్, పుల్ల ప్రవీణ్, వంశీ, రిషి పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గంధంపల్లి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం

**బడి బస్సులో ఫిట్నెస్ నిల్లు .**

**పాఠశాల ఫీజులు మాత్రం ఫుల్లు...!!**

**అద్దాంతరంగా నడిరోడ్డుపై ఆగిపోయిన అక్షర స్కూల్ బస్సు**

**ఎండ తీవ్రతకు బస్సులోనే సొమ్మాసిల్లీ పడుకున్న బాలుడు**

**ప్రైవేట్ స్కూల్లో బస్సులపై ఆరా తీయని రవాణా, విద్యాశాఖ అధికారులు**



బయ్యారం ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలోని గంధంపల్లి అక్షర ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నాణ్యతలేని బస్సులు నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. విద్యార్థులంతా అరాపూట బడులు పూర్తయిన తర్వాత ఇంటికి తిరుగు ప్రయాణం అవుతున్న సందర్భంలో హఠాత్తుగా పాఠశాల బస్సు భారీ శబ్దంతో అక్కడికక్కడే నడిరోడ్డుపై నిలిచిపోవడంతో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులను ఒక్కసారిగా భయభ్రాంతులకు గురిచేసింది. బస్సు ఎందుకు ఆగిపోయిందో అర్థం కాక విద్యార్థులంతా ఆందోళన చెందుతూ,అరుపు కేకలతో తీవ్ర రోదనకు గురయ్యారు. అనంతరం బస్సులో ఉన్న విద్యార్థులందరినీ కిందకు దింపి బస్సును పక్కకు నెట్టారు. అప్పటికే మధ్యాహ్నం 3:00 సమయం కావడంతో తీవ్ర ఎండతో ఒత్తిడికి గురైన విద్యార్థి సృహ కోల్పోయి బస్సులోనే పడుకున్నాడు.. చుట్టుపక్కన ఉన్న ప్రజలు బస్సుకు ఎందుకు ఇలా జరిగిందని ఆరా తీశారు. అర్ధాంతరంగా నడి రోడ్డుపై బస్సు నిలిచిపోయిందని తెలుసుకున్న గ్రామస్తులు, ఇలాంటి నాణ్యత లేని బస్సులు ఎందుకు తీసుకొస్తున్నారు అదే బస్సులో అంతమంది పిల్లలను ఒక్కసారిగా ఎందుకు కూర్చోబెట్టవలసి వచ్చిందని...? సృహ కోల్పోయిన బాలుడికి ఏమైనా జరిగితే ఎవరూ





బాధ్యత వహిస్తారని..? పిల్లలకు జరగరానిది ఏదైనా జరుగుతే మీ పాఠశాల యాజమాన్యం బాధ్యత వహిస్తారాని..? గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక జర్నలిస్టులు బస్సు అద్దాంతరంగా ఎందుకు ఆగిపోయిందని కరెస్పాండెంట్ రమేష్ ని వివరణ అడగ్గా మీకు ఎందుకు చెప్పాలి మీరు ఏమైనా అధికారులు మా బస్సు మా ఇష్టం మీరెవరు అడగడానికి..! అంటూ తనదైన స్టైల్ లో తిట్ల దండకం అందుకున్నారు. అక్షర యాజమాన్యం కరస్పాండెంట్ తీరుని చూసి ప్రజలు ఇదేం సభ్యత సంస్కారం ఒక బాధ్యతహితమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి చిల్లర మల్లర మాటలతో వీధి రౌడీ లాగా మాట్లాడడం చూసి స్థానిక ప్రజలు విస్మయానికి గురయ్యారు. ప్రభుత్వ పాఠశాలను కాదని మంచి విద్య కోసం పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపుతుంటే ఇదే ఆసరాగా చేసుకున్న ప్రైవేటు యాజమాన్యం విద్యార్థుల ఫీజులపై ఉన్న శ్రద్ధ పాఠశాల కనీస వసతులపై ఎందుకు ద్రుష్టి పెట్టడం లేదని విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అర కొర వసతులతో మరియు ఫిట్నెస్ లేని బస్సులతో పిల్లలను ఇబ్బంది పెట్టే ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేశారు...

# ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా



జనగాం అర్బన్ ఏప్రిల్ 02, సూర్య న్యూస్: జిల్లాలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలోని ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణకు పీవోలు, ఏపీవోలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. శిక్షణను వంద శాతం విజయవంతం చేయాలని అన్నారు. మాక్ పోలింగ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఫార్మ్-12 లో సవరణలపై తగు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్ పని విధానాన్ని పరిశీలించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రఘునాథపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మండల స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలకు శిక్షణ తరగతులు రెండు రోజుల్లో నిర్వహించాలని సూచించారు. హీట్ స్ట్రోక్ పై ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినన్ని అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఔషధ నిల్వల గురించి సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఓపీ సేవలు, రక్తపరీక్షలను సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు. తనిఖీలో ఆర్డీఓ జనగామ కొమురయ్య, తహసీల్దార్ వెంకన్న, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

**భూపాలపల్లిలో శాశ్వత కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తా**

**భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్**

**బాధ్యతలు చేపట్టిన సురేష్ కుమార్**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 02, సూర్య న్యూస్: న్యాయ వాదులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి న్యాయవాదుల సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తానని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ అన్నారు. భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కూనూరు సురేష్ కుమార్ సోమవారం బాధ్యత లను స్వీకరించారు. భూపాలపల్లి జిల్లా చిన్న కొడెపాకలో జన్మించిన సురేష్ కుమార్ 1998లో న్యాయ శాస్త్ర పట్టా పొంది న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు.1999లోప్రాక్టీస్ ప్రారంభించిన సురేష్ కుమార్ పరకాల, వరంగల్ , ములుగు , భూపాలపల్లిలో ప్రాక్టిస్ చేస్తున్నారు. 25 సంవత్సరాల న్యాయవాద వృత్తిలో వేల కొద్ది సివిల్ క్రిమినల్ , ఫ్యామిలీ, యాక్సిడెంట్, రెవెన్యూ తదితర కేసులు చేసిన అనుభవం ఉంది. అదికాకుండా పరకాల బార్ అసోసియేషన్ కార్యదర్శిగా , ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా పని చేశారు. భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గెలుపొందారు. బాధ్యతలు స్వీకరిం చిన కూనూరు సురేష్ కుమార్‌ను పరకాల,వరంగల్, ములుగు, భూపాలపల్లి కి చెందిన న్యాయ వాదులు, ఆయన అభిమానులు భారీ సంఖ్య లో తరలి వచ్చి శాలువలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లిలో శాశ్వత కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.



## ఘనంగా పాపన్న వర్ధంతి వేడుకలు

నర్సంపేట/దుగ్గొండి మేజర్ న్యూస్ (సూర్య ): తొలి బహుజన వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతిని పురస్కరించుకొని దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గల తాటి వనంలో మోకుదెబ్బ మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య గౌడ్ అధ్వర్యంలో మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు, మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి .ముఖ్య అతిథిగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సబ్బండ బహుజన వాదనను ఏకం చేసి రాజ్యాధికారం చేపట్టిన మొదటి వ్యక్తిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర పుటల్లో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తులు ఐక్యంగా ఉన్నప్పుడే అన్ని హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మల్లంపల్లి గౌడ సంఘం ఉపాధ్యక్షుడు కక్కెర్ల రామకృష్ణ గౌడ్, మోకుదెబ్బ డివిజన్ నాయకులు కెక్కెర్ల సదానందం గౌడ్,కెక్కెర్ల కుమారస్వామి గౌడ్,గైని రాములు గౌడ్,కెక్కెర్ల రాజు గౌడ్,కెక్కెర్ల సాంబయ్య గౌడ్,కందుల కుమారస్వామి గౌడ్,కక్కర్ల బిక్షపతి గౌడ్,కెక్కెర్ల సారంగం గౌడ్,కెక్కెర్ల సాంబమూర్తి గౌడ్,రమేష్ గౌడ్,సతీష్ గౌడ్,మధు గౌడ్ లతో పాటు పలువురు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వాది సర్వాయి పాపన్న గౌడ్

**ఢిల్లీ కోటపై బహుజన జెండా ఎగురవేసిన నాయకుడు సర్దార్**

**మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్**

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): ఢిల్లీ కోటపై బహుజన జెండా ఎగురవేసిన తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. పట్టణం లోని పాపన్న సెంటర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి కార్యక్రమం విగ్రహా కమిటీ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి సొల్తీ సారయ్య గౌడ్, అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ బహుజనులు బాగుపడాలంటే రాజ్యాధికారం తోనే సాధ్యమని పాపన్న గౌడ్ భావించా డన్నారు. ఆ దిశగా పాపన్న గౌడ్ 12 వేల మంది సైన్యంతో 21 కోటలు జయించిన బహుజన రాజ్యం స్థాపించాడని,పోరాడిన వాడే పరిపాలనకు అర్హుడని స్థానిక ప్రజల తరుపున 30 సంహాత్సరాలు పరిపాలన చేశాడని పేర్కొన్నారు. ఏడున్నర ఏళ్లుగా గోల్కొండ కోట చక్రవర్తిగా పాలన సాగించాడని,మొగలాయిల పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం, పెన్నా నది నుండి బీమా నది వరకు పాలించిన స్వతంత్ర రాజు పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు. బహుజనులందరు ఐకమత్యంతో ఉండి బహుజనులందరిని ఏకం చేసిన రోజే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు



గోపగాని వెంకట్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా నాయకులు బోడిగే మల్లేశం గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, జూనురి నరేష్ గౌడ్ , ముంజ అశోక్ గౌడ్ కొండి రాము గౌడ్, బూర అశోక్ గౌడ్,జేఏసీ నాయకులు సాంబరాతి మల్లేశం,వేముల రవి గౌడ్, గుండె బోయిన హరిప్రసాద్ గౌడ్, తాబేటీ రవి గౌడ్, గండి రాము గౌడ్, డివిజన్ నాయకులు నాంపల్లి వెంకట్ గౌడ్,ఎరుకొండ రాజేందర్ గౌడ్,మండల నాయకులు గండి గిరి గౌడ్, మేరుగు గంగాధర్ గౌడ్,సొల్తీ సాంబయ్య గౌడ్, దూపటి కుమార్ గౌడ్, మంద కుమార్ గౌడ్, గొల్లపల్లి సురేష్ గౌడ్, జూలూరి శివ ప్రసాద్ గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, సొల్టీ మధు గౌడ్, సొల్తీ అనిల్ గౌడ్, పోశాల సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లయ్య గౌడ్ లు పాల్గొన్నారు.